విలేకరులు కావలెను
ఆంధ్ర తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాలలో
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మండల
రిపోర్టర్, కంట్రిబ్యూటర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్, కావలెను
తెలుగు భాషపై అవగాహన, వార్తలు రాయగల సత్తా
ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
JBN NEWS 24/7
MOBILE : 8886090199, 9885211993,

అనంత ప్రభ
తెలుగు దిన పత్రిక
అనంతపురం
శ్రీ సత్యసాయి
5
బుధవారం 15 ఏప్రిల్ 2026

# భారత రాజ్యాంగ నిర్మాతకు ఘన నివాళి

- డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుక
- ప్రజల స్వేచ్ఛగా సమాన హక్కులు కల్పించిన మహానుభావుడు
- డా. బి.ఆర్ అంబేద్కర్
- త్యాగాల ఫలితమే రాజ్యాంగం



కూడేరు, ఏప్రిల్ 14 (అనంత ప్రభ)

కూడేరు మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఆవరణంలో మంగళవారం రోజున భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. అంబేద్కర్ జయంతి వేడుక పురస్కరించుకొని అన్ని రాజకీయ పార్టీలు, ప్రభుత్వ అధికారులు, అనధికారులు, ప్రజాసంఘాల నాయకులు స్వచ్ఛందంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొని విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళిని అర్పించారు.

ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లాడుతూ డాక్టర్. బి.ఆర్ అంబేద్కర్ ప్రజలు స్వేచ్ఛగా, సమాన హక్కులతో జీవించేందుకు రాజ్యాంగాన్ని రూపొందించడం జరిగిందని వారు అన్నారు. ఎందరో మహానుభావులు చేసిన త్యాగాల ఫలితంగా మన దేశానికి స్వాతంత్ర్యం లభించిందని, స్వాతంత్ర్యం అనంతరం ప్రజలు స్వేచ్ఛగా, సమాన హక్కులతో జీవించేందుకు రాజ్యాంగాన్ని రూపుదిద్దిన మహానుభావుడు డాక్టర్ .బి.ఆర్ అంబేద్కర్ అని నాయకులు కొనియాడారు. భారత దేశానికి మూలస్తంభం అయిన రాజ్యాంగాన్ని రూపొందించి ప్రతి పౌరుడికి ఓటు హక్కు, సమానత్వం, స్వేచ్ఛ వంటి మౌలిక హక్కులను కల్పించిన మహనీయుడు అంబేద్కర్ అని వారు తెలిపారు. సమాజంలో వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన కృషి అపారమని, ఆయన ఆలోచనలు నేటికీ సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తున్నాయని అన్నారు..

అంబేద్కర్ కేవలం రాజ్యాంగ నిర్మాత మాత్రమే కాకుండా, సామాజిక సంస్కర్త, విద్యావేత్త, ఆర్థికవేత్తగా దేశ అభివృద్ధికి కీలక పాత్ర పోషించారని కొనియాడారు. ప్రతి వ్యక్తి విద్యావంతుడు కావాలని, సమాజంలో అసమానతలు తొలగాలని ఆయన ఆకాంక్షించారని గుర్తు చేశారు. అందరికీ సమాన న్యాయం జరిగేలా రాజ్యాంగాన్ని రూపొందించిన మహానుభావుడి ఆశయాలను కొనసాగించడం మనందరి బాధ్యత అని వారు స్పష్టం చేశారు. యువత అంబేద్కర్ జీవితం నుంచి ప్రేరణ పొందాలని, విద్య, క్రమశిక్షణ, కష్టపడి పని చేయడం ద్వారా ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని పిలుపునిచ్చారు.

అంబేద్కర్ చూపించిన మార్గంలో నడుస్తూ సమానత్వం, సోదరభావం, న్యాయం అనే విలువలను కాపాడితేనే దేశం మరింత అభివృద్ధి సాధిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో అన్ని పార్టీల నాయకులు, ప్రజాసంఘాల నాయకులు, ప్రభుత్వ అధికారులు, అనధికారులు ప్రజలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పీవీ కేకే ఇంజనీరింగ్ కళాశాల లో పు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు



అనంతపురం, ఏప్రిల్ 14 (అనంత ప్రభ )

అనంతపురం పి వి కే ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థులు అధ్యాపకులు, సిబ్బంది డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకల సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు ఘన నివాళులు అర్పించారు. కళాశాల లోని ప్రత్యేక ఛాంబర్ లో ఏర్పాటుచేసిన ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి ,పీవీ కేకే ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ పల్లె వెంకటకృష్ణ కిషోర్ రెడ్డి హాజరై డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

ఈ సందర్భంగా పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ,

డాక్టర్ అంబేద్కర్ భారత రాజ్యాంగ నిర్మాతగా దేశానికి అపూర్వమైన సేవలు అందించారు. ఆయన రచించిన రాజ్యాంగం ప్రతి పౌరునికి సమాన హక్కులను కల్పించిందన్నారు. సమాజంలో ఉన్న అణచివేత, వివక్షలకు వ్యతిరేకంగా అంబేద్కర్ జీవితాంతం పోరాటం సాగించారన్నారు.ఆయన పోరాటం సామాజిక న్యాయం కోసం మార్గదర్శకంగా నిలిచిందని తెలిపారు.

విద్య, సమానత్వం, స్వాభిమానమే అంబేద్కర్ చూపిన మార్గమని, యువత ఆయన ఆలోచనలను ఆచరణలో పెట్టాలని ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి సూచించారు.

బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు అంబేద్కర్ ఆశయాల ప్రతిబింబమని తెలిపారు.

మహిళల సాధికారత, విద్యా అభివృద్ధి, సామాజిక సమానత్వం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లడం మనందరి బాధ్యత అని ఆమె అన్నారు.

సమాజంలో సమానత్వం, న్యాయం నెలకొల్పడానికి ప్రతి ఒక్కరూ ఆయన చూపిన మార్గాన్ని అనుసరించాలని పేర్కొన్నారు. పివి కేకే ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ పల్లె వెంకట్ కృష్ణ కిషోర్ రెడ్డి మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను మనమంతా ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. సమాజంలో అంటరానితనం కుల వివక్ష నిర్మూలనకు కృషిచేసిన ఆ మహనీయుని పోరాటాన్ని ప్రతి ఒక్కరు గుర్తుపెట్టుకోవాలని సూచించారు. అందరికీ సమాన హక్కులు సమానత్వం కోసం పోరాటం కొనసాగించిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సేవలు ఎనలేనివని పేర్కొన్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ,పల్లె వెంకట కృష్ణ కిషోర్ రెడ్డి వారి కుటుంబ సభ్యులు వియన్ వన్స్, కళాశాల సిబ్బంది తదితరులు అంబేద్కర్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి, ఆయన సేవలను స్మరించుకున్నారు

## డా.బి ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే



రాప్తాడు, ఏప్రిల్ 14 (అనంత ప్రభ)

రాప్తాడు నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి మంగళవారం రోజున రాప్తాడు మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రజలు స్వేచ్ఛగా, సమాన హక్కులతో జీవించేందుకు రాజ్యాంగాన్ని రూపొందించడం జరిగిందని మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి అన్నారు. ఎందరో మహానుభావులు చేసిన త్యాగాల ఫలితంగా మన దేశానికి స్వాతంత్ర్యం లభించిందని, స్వాతంత్ర్యం అనంతరం ప్రజలు స్వేచ్ఛగా, సమాన హక్కులతో జీవించేందుకు రాజ్యాంగాన్ని రూపుదిద్దిన మహానుభావుడు బిఆర్ అంబేద్కర్ అని రాప్తాడు మాజీ ఎమ్మెల్యే, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి కొనియాడారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి ఘనంగా జరుపుకున్నారు. భారత దేశానికి మూలస్తంభం అయిన రాజ్యాంగాన్ని రూపొందించి ప్రతి పౌరుడికి ఓటు హక్కు, సమానత్వం, స్వేచ్ఛ వంటి మౌలిక హక్కులను కల్పించిన మహనీయుడు అంబేద్కర్ అని తెలిపారు. సమాజంలో వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన కృషి అపారమని, ఆయన ఆలోచనలు నేటికీ సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తున్నాయని అన్నారు..

అంబేద్కర్ కేవలం రాజ్యాంగ నిర్మాత మాత్రమే కాకుండా, సామాజిక సంస్కర్త, విద్యావేత్త, ఆర్థికవేత్తగా దేశ అభివృద్ధికి కీలక పాత్ర పోషించారని కొనియాడారు. ప్రతి వ్యక్తి విద్యావంతుడు కావాలని, సమాజంలో అసమానతలు తొలగాలని ఆయన ఆకాంక్షించారని గుర్తు చేశారు. అందరికీ సమాన న్యాయం జరిగేలా రాజ్యాంగాన్ని రూపొందించిన మహానుభావుడి ఆశయాలను కొనసాగించడం మనందరి బాధ్యత అని ఆయన స్పష్టం చేశారు. యువత అంబేద్కర్ జీవితం నుంచి ప్రేరణ పొందాలని, విద్య, క్రమశిక్షణ, కష్టపడి పని చేయడం ద్వారా ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని పిలుపునిచ్చారు. అంబేద్కర్ చూపించిన మార్గంలో నడుస్తూ సమానత్వం, సోదరభావం, న్యాయం అనే విలువలను కాపాడితేనే దేశం మరింత అభివృద్ధి సాధిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాన్నారు

## డాక్టర్ బీ.ఆర్. అంబేద్కర్ గారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన జిల్లా ఎస్పీ



అనంతపురం, ఏప్రిల్ 14 (అనంత ప్రభ )

భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న డాక్టర్ శ్రీ బీ.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా అనంతపురం జిల్లా పోలీసు కార్యాలయంలో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్.పి శ్రీ పి. జగదీష్, ఐపీఎస్ గారు పాల్గొని డాక్టర్ బీ.ఆర్. అంబేద్కర్ గారి చిత్రపటానికి పూలమాల వేసి స్మరించారు. ఈ సందర్భంగా ఎస్.పి గారు మాట్లాడుతూ, అంబేద్కర్ గారు దేశానికి చేసిన సేవలు అపారమని కొనియాడారు. సమానత్వం, సామాజిక న్యాయం, ప్రజాస్వామ్య విలువలకు పునాది వేసిన మహనీయుడు అని పేర్కొన్నారు. ఆయన చూపిన మార్గం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని అన్నారు. అంబేద్కర్ గారి ఆశయాలను అనుసరిస్తూ సమాజంలో సమానత్వం నెలకొల్పేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. విధుల్లో నిబద్ధతతో పనిచేస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని పోలీసు సిబ్బందిని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏ.ఆర్ అదనపు ఎస్పీ ఇలియాస్ బాషా, ఆర్ ఐ లు పవన్ కుమార్ , రాముడు, జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోక్ నాథ్ , గాండ్ల హరినాథ్ , లక్ష్మీనారాయణ, ఆర్ ఎస్ ఐ లు బాబ్జాన్, సురేష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి కార్యాలయం నందు డా.బి. ఆర్.అంబేద్కర్ గారి 135 వ జయంతి



అనంతపురం, ఏప్రిల్ 14 (అనంత ప్రభ )

ఈరోజు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి కార్యాలయం అనంతపురం నందు భారత రత్న డా.బి. ఆర్.అంబేద్కర్ గారి 135 వ జయంతి ఘనంగా జరిగింది.

ఈ సందర్భంగా ఇంచార్జ్ జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డా. శ్రీనివాసులు రెడ్డి, మాట్లాడుతూ రాజ్యాంగం ద్వారా అణగారిన వర్గాలకు సమాన హక్కులు కల్పించి, ఆత్మ గౌరవం పెంచి అందరికీ రాజ్యాంగ ఫలాలు పంచిన మహనీయుడు డా.బి. ఆర్.అంబేద్కర్ గారు అని ఆయన కోరిన సమ సమాజ స్థాపన కోసం సమాన హక్కులు అవకాశాలు కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆ మహనీయుని ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని అప్పుడే ఘనమైన నివాళి అందించిన వాళ్ళం అవుతామని ప్రజాస్వామ్య వ్యవస్థ లో కీలక మైన భారత రాజ్యాంగాన్ని రచించి రాజ్యాంగ నిర్మాత గా చరిత్రలో తనదైన ముద్ర వేసారు అని శ్లాఘించారు. ఆ మహాశయుని ఆశయాల సాకారం కోసం మనమందరం కలసి కృషి చేయాలని అధికారులను మరియు సిబ్బందిని కోరారు. ఈ కార్యక్రమంలో డెమో నాగరాజు, డిప్యూటీ డెమో లక్ష్మి నారాయణ, ఆఫీస్ సూపరింటెండెంట్ శ్రీనివాసులు, ,బలరామిరెడ్డి, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## అంబేద్కర్ లేని భారతదేశాన్ని ఊహించలేం



అనంతపురం, ఏప్రిల్ 14 (అనంత ప్రభ )

అంబేద్కర్ లేని భారతదేశాన్ని ఎప్పటికీ ఊహించలేమని.. ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. హైదరాబాద్ లోని తన నివాసంలో అంబేద్కర్ 135వ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ స్వాతంత్రం తర్వాత దేశంలో అనేక అసమానతలు ఉండేవని.. అవి మన దేశ ప్రగతికి ఆటంకంగా మారాయన్నారు. అలాంటి సమయంలో దేశాన్ని ఎలా నడిపించాలో మార్గం చూపించాలన్న బాధ్యత అంబేద్కర్ పై పెట్టారన్నారు. ఒక పేద కుటుంబంలో పుట్టి.. అప్పటికే ఎన్నో అవమానాలు ఎదుర్కొని ఉన్నత చదువులు చదివిన అంబేద్కర్ రాజ్యంగం అనే పవిత్రమైన గ్రంథాన్ని దేశానికి అందించారన్నారు. ఆయన రచించిన రాజ్యంగం, అప్పుడు దేశానికి సూచించిన మార్గం రెండూ ఎంతో విలువైనవన్నారు. వాటి వలనే నేటికీ భారతదేశం సమైక్యతకు ప్రతిరూపంగా ఉందని శ్రీరామ్ అన్నారు. ఆ తర్వాత ఎంత మంది పాలకులు వచ్చినా.. అంబేద్కర్ నే స్ఫూర్తిగా తీసుకుని ముందుకు వెళ్లారన్నారు. కూటమి ప్రభుత్వ పాలన కూడా అంబేద్కర్ ఆశయాలకనుగుణంగా సాగుతోందని శ్రీరామ్ అన్నారు...

## విజన్ విద్యాసంస్థల్లో ఘనంగా అంబేద్కర్ జయంతి



యాడికి ,ఏప్రిల్ 14 (అనంత ప్రభ)

యాడికి మండల కేంద్రంలోని విజన్ విద్యాసంస్థల్లో భారత రాజ్యాంగ శిల్పి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

విద్యార్థులకు అంబేద్కర్ జీవితం, దేశానికి చేసిన సేవలను ఉపాధ్యాయులు వివరించారు. ఈ సందర్భంగా విజన్ విద్యాసంస్థల అధినేత విశ్వనాధ్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ రూపకల్పనలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చేసిన అపార కృషిని కొనియాడారు. స్వాతంత్ర్యం అనంతరం దేశ ప్రజలకు సమాన హక్కులు, స్వేచ్ఛ, న్యాయం అందేలా అత్యుత్తమ రాజ్యాంగాన్ని అందించిన మహనీయుడిగా అభివర్ణించారు. స్వేచ్ఛ, సమానత్వం ఉన్న సమాజమే అభివృద్ధికి మార్గమని అంబేద్కర్ ఆశయాలను గుర్తుచేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు అమర్, శేఖర్, కోటి తదితరులు మరియు విద్యార్థులు హాజ-రయ్యారు

## యాడికిలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



యాడికి, ఏప్రిల్ 14 (అనంత ప్రభ)

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా యాడికి మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి మాజీ ఎంపీపీ వేలూరు రంగయ్య, గొర్తి రుద్రమనాయుడు, విశ్వనాథ్, గుండా నారాయణస్వామి, తిరంపురం నీలకంఠ, జనసేన మండల కన్వీనర్ కోడి సునీల్, పండు శ్రీరాములు గండికోట లక్ష్మణ్ తదితర నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సమానత్వం, సామాజిక న్యాయం కోసం చేసిన సేవలు దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని పేర్కొన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహోన్నత వ్యక్తి అంబేద్కర్ అని కొనియాడారు. భారత రాజ్యాంగం ద్వారా అన్ని వర్గాల ప్రజలకు సమాన హక్కులు కల్పించిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. అంబేద్కర్ చూపిన మార్గంలో నడుస్తూ సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వెలిగండ్ల ఆదినారాయణ, బద్రి, దాసరి తిరు, శివకోటి,సుభాన్, చంద్ర తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## యాడికి గ్రామ పంచాయతీలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



యాడికి, ఏప్రిల్ 14 ( అనంత ప్రభ )

యాడికి గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సభను కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ అభివృద్ధి అధికారి సాయి అరుణ్ కుమార్, సిబ్బందితో కలిసి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ దేశానికి అందించిన రాజ్యాంగం ప్రతి భారతీయుడికి మార్గదర్శకమని అన్నారు. సమానత్వం, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని కొనియాడారు. ప్రతి ఒక్కరూ అంబేద్కర్ ఆశయాలను ఆదర్శంగా తీసుకొని వారి అడుగుజాడల్లో నడవాలని, భావితరాలకు ఆయన సందేశాలను చేరవ-ేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్వర్ణ గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## పిన్నేపల్లిలో ఘనంగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు



యాడికి, ఏప్రిల్ 14 (అనంత ప్రభ)

యాడికి మండలం పిన్నేపల్లి గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను గ్రామ ప్రజలు ఐక్యంగా ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించి అంబేద్కర్ ఆశయాలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన యాడికి సీఐ శ్రీనివాసులు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం వల్లే ప్రతి పౌరుడికి సమాన హక్కులు లభించాయని తెలిపారు. సమాజంలో ప్రతి ఒక్కరూ విద్యను అభ్యసించి ఉన్నత స్థానాలకు ఎదగాలని, ముఖ్యంగా విద్యార్థులు కష్టపడి చదివి తల్లిదండ్రులకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ వేడుకల్లో గ్రామ యువత శ్రీకాంత్, శివకృష్ణ, సూర్యనారాయణ, శ్యామ్, మురళి, రామయ్య, మస్తాన్, గణేష్, కుళ్లాయప్ప, మనోహర్, చిన్న రాముడు, దేవరాజు, మస్తానప్ప పాల్గొన్నారు. మహిళలు శ్రవంతి, శశికళతో పాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## అప్పుల బాధ తాళలేక ఆత్మహత్య చేసుకున్న ఎం. గోవిందు



కూడేరు, ఏప్రిల్ 14 (అనంత ప్రభ)

కూడేరు మండల పరిధిలోని తిమ్మాపురం గ్రామపంచాయతీ కరుట్లపల్లి గ్రామానికి చెందిన ఎం. గోవిందు (52) తండ్రి నడిపి కుంటేన్న.. అప్పుల బాధ తాళలేక ఆదివారం మధ్యాహ్నం 2 గంటల సమయంలో పురుగుల మందు సేవించి అనంతపురం రూరల్ కొడిమి క్రాస్ వద్ద ఆత్మహత్య చేసుకున్నాడు. తిమ్మాపురం గ్రామం పొలం సర్వే నెంబర్ 282-ఏ లో 1.76 ఎకరాల మరియు అదే సర్వే నంబర్ లో 3.34 ఎకరాల పొలం నందు ఒక బోరు బావి ఉంది. పంటల సాగు కోసం లక్షల లక్షల పెట్టుబడిపెట్టి వేరుశనగ తదితర పంటను సాగు చేసేవారు. పంట చేతికి వచ్చే సమయానికి నష్టాలు రావడంతో పెట్టుబడి కోసం చేసిన అప్పులు తీర్చలేక ఏం చేయాలో అర్థం కాక దిక్కుతోచని స్థితిలో మనస్థాపం చెంది పురుగుల మందు సేవించి ఆత్మహత్య చేసుకున్నారు. దాంతో ఎం.గోవిందు కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరు . అయ్యారు. ఇంటిలో పెద్ద దిక్కున కోల్పోవడంతో వారి కుటుంబ సభ్యులు నిరాశ్రయులయ్యారు. దాంతో ఎం.గోవిందు మీద ఆధారపడి జీవిస్తున్న కుటుంబ సభ్యులను ప్రభుత్వామే ఆదుకోవాలని వారి భార్యాబిడ్డలు కోరారు

## ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి



యాడికి, ఏప్రిల్ 14 (అనంత ప్రభ)

యాడికి మండల కేంద్రంలో బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి ఆయన దేశానికి చేసిన విశిష్ట సేవలను, భారత ప్రజలకు అందించిన రాజ్యాంగ హక్కులను గుర్తు చేసుకున్నారు. వక్తలు మాట్లాడుతూ సమానత్వ సమాజ నిర్మాణానికి అంబేద్కర్ చూపిన మార్గం నేటికీ ఆదర్శమని పేర్కొన్నారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్పీఎస్ మండల అధ్యక్షులు పాతకుట్ల బాలు మాదిగ, గౌరవ అధ్యక్షులు శ్రీనివాస మాదిగ, నియోజకవర్గ కన్వీనర్ దేవరాజు మాదిగ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు నరసింహ మాదిగ, గాంధీ మాదిగ, సూర్యుడు మాదిగ, శివ మాదిగ, జగదీష్ మాదిగ, శ్రీరాములు మాదిగ, టైలర్ పుల్లయ్య మాదిగతో పాటు పెద్ద ఎత్తున ఎమ్మార్పీఎస్ నాయకులు, అంబేద్కర్ వాదులు పాల్గొన్నారు

## అంబేద్కర్ ఆశయాలతో అంగన్వాడీల హక్కుల పోరాటం



యాడికి, ఏప్రిల్ 14 (అనంత ప్రభ )

యాడికి మండలంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా ఏపీ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు నివాళులర్పించారు. యూనియన్ నాయకురాలు మహాలక్ష్మి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి, అంగన్వాడి వర్కర్స్, హెల్పర్స్ సమస్యలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మహాలక్ష్మి మాట్లాడుతూ అంగన్వాడి సిబ్బందికి గౌరవ వేతనం పెంపు, పెండింగ్ బకాయిల చెల్లింపు, పదవీ విరమణ ప్రయోజనాలు, ఈఎస్ఐ, పీఎఫ్ వంటి భద్రతా పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. అంబేద్కర్ చూపిన సమానత్వం, సామాజిక న్యాయం మార్గంలో కార్మిక హక్కుల కోసం పోరాటం కొనసాగుతుందని తెలిపారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఉమా గౌడ్, బషీర్ అహ్మద్, నాగేంద్రతో పాటు అంగన్వాడి కార్యకర్తలు, హెల్పర్లు పాల్గొన్నారు

## శింగనమలలో ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు



శింగనమల, ఏప్రిల్ 14 (అనంత ప్రభ )

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా శిశీగనమలలో దళిత సంఘం నాయకుల ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈ సందర్భంగా దళిత సంఘం నాయకులు మాట్లాడుతూ, పేద, బడుగు బలహీన వర్గాల శ్రేయస్సు మరియు దేశ అభివృద్ధి కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహోన్నత వ్యక్తి డాక్టర్ బి.ఆర్. అంబేద్క-ర్సమాజంలో అంటరానితనం నిర్మూలన, వివక్షకు వ్యతిరేకంగా ఆయన చేసిన పోరాటం చిరస్మరణీయమని, భారత రాజ్యాంగం ద్వారా అన్ని వర్గాల ప్రజలకు సమాన హక్కులు కల్పించిన ఘనత ఆయనకే దక్కుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘం నాయకులైన ఎం ఈ ఎఫ్ జాతీయ అదనపు కార్యదర్శి బండారు శంకర్ , జిల్లా అధ్యక్షుడు రమేష్, తాలూకా కార్యదర్శి ఎం నల్లప్ప, కోశాధికారి రాము, మండల అధ్యక్షుడు మురళి, తప్పట కళాకారుడు రాజు, సింగనమల మండల అధ్యక్షుడు రామంజి, చిన్న జలాలపురం ఓబులేసు, సురేష్,పవన్ తదితరులు పాల్గొన్నారు

## అంబేద్కర్ జయంతి సందర్భంగా వైఎస్ఆర్సిపి భారీ ర్యాలీ -- జయ మనోజ్ రెడ్డి నివాళి



ఆదోని, ఏప్రిల్ 14 (అనంత ప్రభ )

ఆదోని పట్టణంలో ఈరోజు వైఎస్ఆర్సిపి నియోజకవర్గ యువనేత జయ మనోజ్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీగా పాల్గొని అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. పార్టీ కార్యాలయం నుండి ర్యాలీగా బయలుదేరి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరుకుని పూలమాలలు అర్పించి ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా జయ మనోజ్ రెడ్డి మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ భారతదేశానికి అమూల్యమైన సేవలు అందించిన మహానుభావుడని తెలిపారు. ఆయన రచించిన రాజ్యాంగం ప్రతి భారతీయుడికి సమాన హక్కులు కల్పించే గొప్ప గ్రంథమని కొనియాడారు. చిన్ననాటి నుంచే విద్యపై పట్టుదలతో ముందుకు సాగి సమాజంలో ఉన్న అంటరానితనాన్ని నిర్మూలించేందుకు అంబేద్కర్ ఎన్నో పోరాటాలు చేశారని గుర్తుచేశారు.

స్వాతంత్ర్యం అనంతరం భారత రాజ్యాంగ రూపకల్పనలో ఆయన మేధస్సు అత్యంత కీలకమైందని, దేశ చరిత్రలో ఆయన స్థానం చిరస్థాయిగా నిలిచిపోతుందని పేర్కొన్నారు. భావితరాలకు అంబేద్కర్ ఆదర్శమూర్తి అని, ఆయన చూపిన మార్గంలోనే ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

ప్రస్తుతం రాష్ట్రంలో దళితులపై జరుగుతున్న ఘటనలపై ఆందోళన వ్యక్తం చేస్తూ, కూటమి ప్రభుత్వం అన్ని విధాలుగా విఫలమైందని విమర్శించారు. రాష్ట్ర ప్రజలకు మంచి పాలన రావాలంటే మళ్లీ జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావాల్సిన అవసరం ఉందని అన్నారు.

ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు బి. దేవా, రాష్ట్ర లీగల్ అడ్వైజర్ జీవన్, సన్నీ, ఇర్ఫాన్ భాష, నర్సింహులు, ఫయాజ్, మల్లెల తాయన్న, గాజుల నాగరాజ్, మంజుల, ఎరుకల లక్ష్మి, ఏసోబు, మనీ, హనుమంతు, సందీప్ రెడ్డి, అడ్వకేట్ నాగరాజ్, అశోక్, ఎల్లప్ప, చిన్న నరసింహులు, మమ్ముట్టి స్వామి, రామకృష్ణ, సాంబ, ఉచ్చిరప్ప, విజయ్, గంగాధర్, ఆర్కే రామకృష్ణ, ఆర్వీ బాబు, సుధాకర్, బ్యాంక్ మల్లీ, ముం-ానంది, సద్దాం, చిన్న వీరప్ప, టిప్పు సుల్తాన్, ఉప్పర నారాయణ, పరిగెల నారాయణ, వీరాంజి, దేవదాస్, భవాని, పూర్ణ, వెంకటేష్, నిజాం, అబుబక్కర్, కుప్పయ్య, చంటి, వీరేష్, బాలాజీ, కిట్టు, రవి, ఉచ్చిరప్ప జయరాం, ఆటో వలి రాముడు, బీకే లక్ష్మన్న, బాబా, మనీ, దినేష్ తదితరులు పాల్గొన్నారు.

## డా. బిర్.అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించిన వైఎస్ఆర్ సీపీ మాజీ ఎమ్మెల్యేలు




అనంత, ఏప్రిల్ 14 (అనంత ప్రభ)

అనంతపురం జిల్లా కేంద్రంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అంబేద్కర్ జయంతి వేడుకల్లో ఘనంగా నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యేలు, ఈ వేడుకల్లో ఉరవకొండ నియోజకవర్గ సమన్వయకర్త విశ్వేశ్వర రెడ్డి, వైయస్సార్ సీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ, ఎమ్మెల్సీ మంగమ్మ, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డా. బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు

## భారత రాజ్యాంగ నిర్మాతకు ఘన నివాళి



ఆత్మకూరు, ఏప్రిల్ 14 (అనంత ప్రభ)

రాప్తాడు నియోజకవర్గం ఆత్మకూరు మండల కేంద్రంలోని పంచాయతీ కార్యాలయం ఆవరణం నందు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతిని ఘనంగా నిర్వహించారు. డా. బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతిని పు-రస్కరించుకొని ఆత్మకూరు మండలం కన్వీనర్ బోయ గంతి శ్రీనివాసులు, ఎంపీడీవో లక్ష్మి నరసింహ ఆ మహనీయునికి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మండల ఎంపీడీవో లక్ష్మీనరసింహ, ఆత్మకూరు మండల కన్వీనర్ బోయ శ్రీనివాసులు, హిందూపురం పార్లమెంట్ అధికార ప్రతినిధి శశాంక్ బాబు, డైరెక్టర్ వెంకట్ నారాయణ,

మాజీ జెడ్పిటిసి కొల్లాయప్ప, కొండారెడ్డి, అక్కులప్ప, మల్లన్న, ఎస్సీ సెల్ ఓబులేష్, నారాయణ, తదితరులు పాల్గొన్నారు

## ఆత్మకూరు డా. బిర్ అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్న మాజీ సర్పంచ్ ఎగ్గిడి వరలక్ష్మి





ఆత్మకూరు, ఏప్రిల్ 14 (అనంత ప్రభ)

ఆత్మకూరు మండల కేంద్రంలో ని పంచాయతీ కార్యాలయం నందు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆత్మకూరు మేజర్ స్థానిక మాజీ సర్పంచ్ ఎగ్గిడి వరలక్ష్మి హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘం నాయకులు, ప్రజాసంఘాల నాయకులు పాల్గొని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను స్మరించుకున్నారు.

## సింగనమల మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల లేసి నివాళులర్పించిన ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రాచేపల్లి రామాంజనేయులు



శింగనమల, ఏప్రిల్ 14 (అనంత ప్రభ )

రాష్ట్ర ఉపాధ్యక్షులు రాచేపల్లి రామాంజనేయులు మాట్లాడుతూ నేడు ఏప్రిల్ 14, భారత రాజ్యాంగ నిర్మాత, సామాజిక న్యాయ సమర-యోధుడు, జ్ఞానాన్ని ఆయుధంగా మలుచుకున్న మహనీయుడు 'డాక్టర్ భీమ్‌రావు రామ్‌జీ అంబేద్కర్' 135వ జయంతి సందర్భంగా, ఘన నివాళు లర్పించారు అలానే ఆయన బాల్యం బాబాసాహెబ్ 1891 ఏప్రిల్ 14న మధ్యప్రదేశ్‌లోని మోవ్ గ్రామంలో ఒక సాధారణ దళిత కుటుంబంలో జన్మించారు. చిన్నతనంలోనే అంటరానితనం, సామాజిక వివక్షను ఎదుర్కొన్నప్పటికీ, విద్యే దళిత, బహుజనవర్గాల ఆశాజ్యోతి అని నమ్మి, ఎన్నో కష్టాలను అధిగమించి ఉన్నత విద్యను అభ్యసించారన్నారు. ఈ కార్యక్రమంలో ఎం ఎస్ ఎఫ్ లీడర్ సుమన్ చిరంజీవి ఎమ్మార్పీఎస్ నాయకులు భాను ప్రకాష్ ఉల్లి కల్లు రాజు లక్ష్మన్న నరేష్ ఓబులేసు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా డాక్టర్. బి. ఆర్. అంబేద్కర్ 135 జయంతి



అనంతపురం, ఏప్రిల్ 14 (అనంత ప్రభ )
అనంతపురం ఈ రోజు అనంతపురం నగరం లో భారత రాజ్యాంగ నిర్మాత శ్రీ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి 135 వ జయంతి వేడుకల సందర్భంగా అర్బన్ టిడిపి కార్యాలయం నందు చిత్రపటానికి అర్బన్ మ్మెల్యే శ్రీ దగ్గుపాటి ప్రసాద్ గారి ఆధ్వర్యములో ఘన నివాళులర్పించి, జడ్పీ ఎదురుగా ఉన్న శ్రీ డా.బి.ఆర్.అంబేద్కర్ గారి విగ్రహానికి జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ గారు, అర్బన్ ఏ.మ్మెల్యే ప్రసాద్ , జిల్లా టీడీపీ అధ్యక్షుడు పూల నాగరాజు గారు, ఇతర గౌరవ యం. యల్. ఏ లు లు, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి గారు మరియు ఇతర నాయకులతో కలిసి ఘన నివాళులర్పించి అనంతర్మా లోని ఖూ=జ మీటింగ్ హాలు నందు నిర్వహించిన డా.. బి.ఆర్.అంబేద్కర్ గారి జయంతి మహోత్సవంలో పాల్గొన్న టీడీపీ నాయకులు కమ్మూరు నాగరాజు.

## కీర్తిశేషులు కాలువ రమణ కుటుంబానికిలక్ష ఆర్థిక సాయం




కళ్యాణదుర్గం, ఏప్రిల్ 14 (అనంత ప్రభ )
ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన సీనియర్ జర్నలిస్టు కాలువ రమణ కుటుంబానికి ఎమ్మెల్యే తనవంతు ఆర్థిక సాయం చేశారు. గతం లో ప్రకటించిన విధంగా రమణ కుటుంబ సభ్యులకు తన క్యాంప్ కార్యాలయంలో రూ.లక్ష నగదు అందజేశారు. ఈ సందర్భంగా రమణ భార్య కాలువ రాజేశ్వరి, కూతురు కాలువ జాహ్నవి ను అడిగి వారి పరిస్థితి ని తెలుసుకున్నారు. భవిష్యత్తు లో ఏ అవసరం వచ్చిన తనవంతు సహాయం చేస్తానని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కు రమణ భార్య, కూతురు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో వార్త బ్యూరో భోగేశ్వర్ రెడ్డి, టీవీ5 సీనియర్ కరెస్పాండెంట్ గుడిపుటి చంద్రశేఖర్, ఏబీఎన్ బ్యూరో సురేష్, ప్రెస్ క్లబ్ ఆడహక్ కమిటీ అధ్యక్షుడు పయ్యావుల ప్రవీణ్,శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు... ఈ సందర్భంగా ఆర్థిక సహాయం చేసినందుకు సీనియర్ జర్నలిస్టు దివంగత కాలవ రవణ సతీమణి రాజేశ్వరి, కూతురు జాహ్నవి ప్రత్యేకంగా ఎమ్మెల్యే సురేంద్ర బాబు గారికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## పెద్ద తుంబలం గ్రామంలో అంబేద్కర్ జయంతి ఘనంగా నిర్వహణ



ఆదోని, ఏప్రిల్ 14 (అనంత ప్రభ )
పెద్ద తుంబలం గ్రామంలో డా. బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలను కూటమి నాయకులు మరియు సచివాలయం సిబ్బంది ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సామాజిక న్యాయం, సమానత్వం కోసం అంబేద్కర్ చేసిన సేవలను గుర్తుచేసుకుంటూ ఆయన ఆశయాలను కొనసాగించాలని నాయకులు పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో పెద్ద తుంబలం మండల ఉపాధ్యక్షులు, బీజేపీ సీనియర్ నాయకులు కొండాపురం రామచంద్రమ్మ నర్సిరెడ్డి ముఖ్యంగా పాల్గొన్నారు. అలాగే కూటమి నాయకులు కొండాపురం మదల కురుమయ్య, షరీఫ్, కే గోవిందు, నరసయ్య, ఖాదర్, కొల్లూరు వీరేష్, జుటపా ఈరన్న, శ్రీనివాసులు తదితరులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.
గ్రామంలో ప్రజలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని అంబేద్కర్ జయంతిని ఉత్సాహంగా జరుపుకోవడం విశేషం. ఈ సందర్భంగా సామాజిక ఐక్యతకు ప్రాధాన్యత ఇవ్వాలని, అంబేద్కర్ చూపిన మార్గంలో నడవాలని నాయకులు సూచించారు

## 135వ అంబేద్కర్ జయంతి కార్యక్రమంలో పాల్గొన్న గుడిసె కిష్టమ్మ




కర్నూలు, ఏప్రిల్ 14 (అనంత ప్రభ )
కర్నూలు జిల్లాలో కలెక్టర్ ఆధ్వర్యంలో నిర్వహించిన 135వ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో మంత్రి టీజీ భరత్, జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు గుడిసె కిష్టమ్మ, జాయింట్ కలెక్టర్ నూరల్, సోషల్ వెల్ఫేర్ డీడీ రాధికా పాల్గొన్నారు.
ఈ సందర్భంగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు అర్పించి ఘన నివాళులు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ అంబేద్కర్ సమాజంలో సమానత్వం, సామాజిక న్యాయం, హక్కుల కోసం చేసిన పోరాటం చిరస్మరణీయమని పేర్కొన్నారు.
అంబేద్కర్ ఆశయాలు ప్రతి ఒక్కరికీ మార్గదర్శకమని, ఆయన చూపిన దారిలోనే సమాజ అభివృద్ధి సాధ్యమని తెలిపారు.
ఈ కార్యక్రమంలో బొందిలి కార్పొరేషన్ చైర్మన్ విక్రమ్ సింగ్, మాల కార్పొరేషన్ డైరెక్టర్ రవి, బెస్త కార్పొరేషన్ డైరెక్టర్ రామంజి, దివ్యాంగుల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎల్లప్పతో పాటు అధికారులు, సంఘ నాయకులు, చైర్మన్లు, డైరెక్టర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు


## నూర్ భాషా ముస్లిం(దూదేకుల) సేవా సంఘం ఆధ్వర్యం లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలు వేసిన ఘన నివాళులు






తాడిపత్రి, ఏప్రిల్ 14 (అనంత ప్రభ )
అనంతపురం జిల్లా తాడిపత్రి పట్టణం ఆర్టీసీ బస్టాండ్ సర్కిల్ వద్ద భారతరత్న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాలవేసి అలాగే పుట్లూరు రోడ్డు టిటిడి కళ్యాణ మండపం వద్ద నూర్ భాషా ముస్లిం (దూదేకుల) సేవా సంఘం ఆఫీసు నందు ఆయన చిత్రపటానికి పూలమాలు వేసి ఘన నివాళులర్పించిన ప్రెసిడెంట్, సెక్రటరీ, ట్రెజరర్, గౌరవ అధ్యక్షులు గౌరవ సలహాదారులు కార్యవర్గ సభ్యులు భారత రాజ్యాంగ నిర్మాత, మొట్టమొదటి కేంద్ర న్యాయ శాఖ మంత్రి ఆర్థిక వేత్త, న్యాయ కోవిదుడు,రాజనీతిజ్ఞుడు, అంటరానితనం,వివక్షలపై అలుపెరగని పోరాటం చేసిన మహనీయులు,భారత రాజ్యాంగ నిర్మాత,భారతరత్న బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి అలుపెరుగని కృషి చేసిన మహానుభావుడు, రాజ్యాంగ రూపశిల్పి భారతరత్న డా. బి.ఆర్. అంబేద్కర్ గారి జయంతి సందర్భంగాఆమహనీయునిఆశయసాధనకైపునరంకితమవుదాం..
ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు నూర్ భాషా ముస్లిం (దూదేకుల) సేవా సంఘం సెక్రెటరీ వి హుస్సేన్ పీరా ట్రెజరర్ గూడూరు మహబూబ్ గౌరవ అధ్యక్షులు సంఘం ఫక్రుద్దీన్, గౌరవ అధ్యక్షులు,ఆర్టిఐ జిల్లా పూర్వ ఉపాధ్యక్షులు కొడగంటి నబి రసూల్, సీలర్ ,డి భాషా (పెయింటర్ షాప్), మెకానిక్ దస్తగిరి , కడియాల పెద్ద హాజీ ,కాకర్ల హస్సేన్, హుస్సేన్ డి డ్, హాజీ (సోడాల షాప్) ,డి అబ్దుల్లా (కార్పెంటర్), కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు

## ఆదోనిలో బీ.సీ. ఫెడరేషన్ ఆధ్వర్యంలో అంబేద్కర్ 135వ జయంతి ఘనంగా



ఆదోని, ఏప్రిల్ 14 (అనంత ప్రభ )
ఆదోని డివిజన్ బీ.సీ. ఫెడరేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు దస్తగిరి నాయుడు అధ్యక్షతన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా బీ.సీ. నాయకులు పి. సాయి బాబ, దేవిశెట్టి ప్రకాష్, ధనాపురం శేషన్న, కత్తి హనుమంతరావు, పి. షేక్ షావలి, కుంకునూరు వీరేష్ తదితరులు శ్రీనివాస్ భవన్ కూడలి వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.
డాక్టర్ భీమ్ రావ్ రాంజీ అంబేద్కర్ (1891 ఏప్రిల్ 14 -- 1956 డిసెంబర్ 6) ప్రముఖ భారతీయ న్యాయవాది, ఆర్థిక శాస్త్రవేత్త, రాజకీయ నాయకుడు, సంఘ సంస్కర్త. అంటరానితనం నిర్మూలన, కుల వ్యవస్థ నిర్మూలన కోసం ఆయన చేసిన కృషి అపారమైనది.భారతదేశపు మొదటి కేంద్ర న్యాయశాఖ మంత్రిగా, రాజ్యాంగ శిల్పిగా ఆయన చేసిన సేవలు చిరస్మరణీయాలు. కొలంబియా విశ్వవిద్యాలయం నుండి పి.హెచ్.డి, లండన్ విశ్వవిద్యాలయం నుండి డాక్టరేట్ పట్టాలు పొంది అరుదైన గౌరవాన్ని పొందారు.సామాజిక న్యాయం, ఆర్థిక రంగాలలో అనేక పరిశోధనలు చేసిన అంబేద్కర్, దళితుల హక్కుల కోసం జీవితాంతం పోరాడారు. 1956లో బౌద్ధ మతాన్ని స్వీకరించడం ద్వారా సమాజానికి కొత్త దిశను చూపించారు.ఈ కార్యక్రమంలో ఎం. వీరభద్ర, ఆర్. రామకృష్ణ, బి. మల్లేశ్వరప్ప, బెస్త ప్రకాష్, జి. నల్లారెడ్డి, పగడాల కిరణ్ కుమార్, కత్తి ప్రసాద్, దీపక్ కుమార్, దండు అయ్యాలప్ప, సలకలకొండ ఆనంద్, తాయప్ప, బెస్త గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

## ఆదోనిలో బీ.సీ. ఫెడరేషన్ ఆధ్వర్యంలో అంబేద్కర్ 135వ జయంతి ఘనంగా



ఆదోని, ఏప్రిల్ 14 (అనంత ప్రభ )
ఆదోని డివిజన్ బీ.సీ. ఫెడరేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు దస్తగిరి నాయుడు అధ్యక్షతన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా బీ.సీ. నాయకులు పి. సాయి బాబ, దేవిశెట్టి ప్రకాష్, ధనాపురం శేషన్న, కత్తి హనుమంతరావు, పి. షేక్ షావలి, కుంకునూరు వీరేష్ తదితరులు శ్రీనివాస్ భవన్ కూడలి వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.
డాక్టర్ భీమ్ రావ్ రాంజీ అంబేద్కర్ (1891 ఏప్రిల్ 14 -- 1956 డిసెంబర్ 6) ప్రముఖ భారతీయ న్యాయవాది, ఆర్థిక శాస్త్రవేత్త, రాజకీయ నాయకుడు, సంఘ సంస్కర్త. అంటరానితనం నిర్మూలన, కుల వ్యవస్థ నిర్మూలన కోసం ఆయన చేసిన కృషి అపారమైనది.భారతదేశపు మొదటి కేంద్ర న్యాయశాఖ మంత్రిగా, రాజ్యాంగ శిల్పిగా ఆయన చేసిన సేవలు చిరస్మరణీయాలు. కొలంబియా విశ్వవిద్యాలయం నుండి పి.హెచ్.డి, లండన్ విశ్వవిద్యాలయం నుండి డాక్టరేట్ పట్టాలు పొంది అరుదైన గౌరవాన్ని పొందారు.సామాజిక న్యాయం, ఆర్థిక రంగాలలో అనేక పరిశోధనలు చేసిన అంబేద్కర్, దళితుల హక్కుల కోసం జీవితాంతం పోరాడారు. 1956లో బౌద్ధ మతాన్ని స్వీకరించడం ద్వారా సమాజానికి కొత్త దిశను చూపించారు.ఈ కార్యక్రమంలో ఎం. వీరభద్ర, ఆర్. రామకృష్ణ, బి. మల్లేశ్వరప్ప, బెస్త ప్రకాష్, జి. నల్లారెడ్డి, పగడాల కిరణ్ కుమార్, కత్తి ప్రసాద్, దీపక్ కుమార్, దండు అయ్యాలప్ప, సలకలకొండ ఆనంద్, తాయప్ప, బెస్త గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

## ఆదోనిలో బీ.సీ. ఫెడరేషన్ ఆధ్వర్యంలో అంబేద్కర్ 135వ జయంతి ఘనంగా



మంత్రాలయం, ఏప్రిల్ 14 (అనంత ప్రభ )
అన్ని ప్రజా సంఘాల ఆధ్వర్యంలో డా. బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ వేడుకలు జన జాతరను తలపించే విధంగా ఉత్సాహభరితంగా జరిగాయి.
మంత్రాలయం టౌన్‌లోని ఎస్సీ కాలనీ నుండి పంచాయితీ కార్యాలయం వరకు, రాఘవేంద్ర సర్కిల్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించి అనంతరం సభ స్థలానికి సుమారు 3 వేల మంది భారీ ర్యాలీగా చేరుకున్నారు. నృత్యాలు, డప్పులు, నినాదాలతో పాల్గొన్న ప్రజలు ఉత్సాహంగా కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమం కర్నూలు జిల్లాకే ఆదర్శంగా నిలిచింది.
ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, డా. బాబాసాహెబ్ అంబేద్కర్ దేశానికి స్ఫూర్తిదాయక మహనీయుడని, ఆయన చూపిన మార్గంలోనే దేశ వ్యవస్థ నడుస్తోందని తెలిపారు. అటువంటి మహనీయుడి జయంతిని ఇంత ఘనంగా నిర్వహించడం ఎంతో గర్వకారణమని అన్నారు.
ఈ కార్యక్రమంలో మంత్రాలయం నియోజకవర్గ ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి, వైఎస్ఆర్సిపి కర్నూలు జిల్లా ఉపాధ్యక్షులు వై. ప్రదీప్ రెడ్డి, నియోజకవర్గ ఇన్‌చార్జి రాఘవేందర్ రెడ్డి, మల్లెల గ్రూప్ అధినేత డా. మల్లెల ఆల్ఫ్రెడ్ రాజు, మండల అధ్యక్షులు భీమ్ రెడ్డి, మండల ఇన్‌చార్జి విశ్వనాథరెడ్డి పాల్గొన్నారు.
అలాగే జై భీమ్ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు చిక్కం జానయ్య మాదిగ, ఎస్సై మల్లికార్జున, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు నాగేశ్వరి, జిల్లా ప్రధాన కార్యదర్శి గర్జి హనుమన్న, జిల్లా కార్యదర్శి మాదిగ రత్నం, దళిత నాయకుడు బూదురు మీనుగ జక్కయ్య తదితరులు హాజరయ్యారు.
ఇంకా ఎమ్మార్పీఎస్ నాయకులు, విద్యార్థి సంఘ నాయకులు, కెవిపిఎస్, బిఎస్ఎస్ నాయకులు, అలాగే మంత్రాలయం టౌన్ అంబేద్కర్ యువజన నాయకులు, మహిళలు, పిల్లలు, పెద్దలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు

## ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు



శింగనమల, ఏప్రిల్ 14 (అనంత ప్రభ )
భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్‌లి జయంతి సందర్భంగా శిశీగనమలలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు గోరంట్ల మారుతి నాయుడు తెలుగుదేశం నాయకులు ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈ సందర్భంగా తెలుగుదేశం నాయకులు మాట్లాడుతూ, పేద, బడుగు బలహీన వర్గాల శ్రేయస్సు మరియు దేశ అభివృద్ధి కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహోన్నత వ్యక్తి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ . సమాజంలో అంటరానితనం నిర్మూలన, వివక్షకు వ్యతిరేకంగా ఆయన చేసిన పోరాటం చిరస్మరణీయమని, భారత రాజ్యాంగం ద్వారా అన్ని వర్గాల ప్రజలకు సమాన హక్కులు కల్పించిన ఘనత ఆయనకే దక్కుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ కార్య నిర్వాహక కార్యదర్శి దేగల కృష్ణమూర్తి సింగల్ విండో చైర్మన్ గుర్రం లక్ష్మీనారాయణ నాయి బ్రాహ్మణ డైరెక్టర్ ఆదినారాయణ మాజీ జెడ్పిటిసి శాలిని మాజీ మండల పార్టీ కన్వీనర్ చితంబరిదొర మాజీ వైస్ ఎంపీపీ వెంకటేష్ జిల్లా బీసీ సెల్ కార్య నిర్వాహక కార్యదర్శి కొయ్యగూర పెద్దన్న ఎస్సీ సెల్ మొండిపోగుల ఎర్రిస్వామి బండమీద పల్లి డీలర్ చెన్నయ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జై భీమ్ నినాదాలతో అంబేద్కర్ జయంతి ఘనంగా



ఆదోని, ఏప్రిల్ 14 (అనంత ప్రభ )
ఆదోని మండలం పెద్ద తుంబలం గ్రామంలో భారత రాజ్యాంగ శిల్పి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు. గ్రామం మొత్తం జై భీమ్ నినాదాలతో మార్మోగింది.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కే శ్రీనివాసులు, కొండాపురం నర్సిరెడ్డి, షరీఫ్, ఖాదర్, కొండ గోవిందరాజులు, నరసయ్య, గోపాల్ రెడ్డి, మౌలా అప్పై, ఈరన్న, బుర్ర మహాదేవ్, సోమ రాగయ్య పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.
ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ డాక్టర్ అంబేద్కర్ చూపిన మార్గం ప్రతి ఒక్కరికీ ఆదర్శమని, సమానత్వ సమాజ నిర్మాణం కోసం ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని తెలిపారు. ఆయన ఆశయాలను కొనసాగిస్తూ సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కూటమి కార్యకర్తలు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

## అసమానతలు లేని సమాజం కోసం అంబేద్కర్ పోరాటం -- హరి ప్రసాద్ యాదవ్




గుంతకల్లు, ఏప్రిల్ 14 (అనంత ప్రభ )
డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అసమానతలు లేని సమాజాన్ని నిర్మించాలనే లక్ష్యంతో జీవితాంతం పోరాడారని గుంతకల్లు రెవిన్యూ డివిజనల్ ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు ఎస్. హరి ప్రసాద్ యాదవ్ పేర్కొన్నారు.మంగళవారం అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా గుంతకల్లు పట్టణంలోని రైల్వే పార్క్‌లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, "అంబేద్కర్ అంటేనే ధైర్యానికి ప్రతీక. పేదల తలరాతను మార్చగల శక్తి భారత రాజ్యాంగంలో ఉంది" అని అన్నారు ఈ కార్యక్రమంలో సాయి మహిళా డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు



# 250 ఏళ్ల కంపెనీకి బ్రాండ్ అంబాసిడర్‌గా శ్రీలీల.. రెమ్యునరేషన్ ఎన్ని కోట్లంటే?





కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన మైసూర్ శాండల్ సోప్‌కు స్టార్ హీరోయిన్ తమన్నా భాటియాను బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించడంపై కన్నడ సీమ రగిలిపోతోన్న సంగతి తెలిసిందే. దాదాపు 6.2 కోట్ల పారితోషికంతో తమన్నాకు ఈ బాధ్యతను కట్టబెట్టింది సిద్ధరామయ్య ప్రభుత్వం. అయితే కర్ణాటకలో ఎంతో మంది ప్రముఖులు, ప్రతిభావంతులు ఉండగా పరాయి రాష్ట్రానికి చెందిన నటిని మైసూర్ శాండల్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించడం వివాదానికి దారి తీసింది. కర్ణాటక సంఘాలు, పార్టీలు, ప్రముఖులు ప్రభుత్వ తీరును తప్పుబడుతున్నారు. ఈ క్రమంలో కర్ణాటకకి చెందిన యువ కథానాయిక శ్రీలీల అదిరిపోయే ఆఫర్ అందుకున్నారు. ఈ వివరాల్లోకి వెళితే..

చేతినిండా సినిమాలతో శ్రీలీల బిజీ ప్రస్తుతం టాలీవుడ్‌లో బిజీగా ఉన్న హీరోయిన్ ఎవరంటే ఖచ్చితంగా వినిపించే పేరు శ్రీలీల. ధమాకాతో లైమ్ లైట్‌లోకి వచ్చిన ఈ ముద్దుగుమ్మ ఆ తర్వాత భగవంత్ కేసరి, గుంటూరు కారం వంటి భారీ బడ్జెట్ సినిమాల్లో అవకాశాలు దక్కించుకుంది. ఇక పుష్ప 2లో కిస్సిక్ సాంగ్‌తో దేశాన్ని ఊపేసి నేషనల్ వైడ్ పాపులర్ అయ్యింది. అందం, అభినయం, డ్యాన్స్‌తో క్రేజీ ఆఫర్లు పట్టేస్తోంది. చాలా చిన్న వయసులోనే బాలీవుడ్ ఆఫర్ కూడా అందుకోవడంతో శ్రీలీల అదృష్టంపై సీనియర్ హీరోయిన్లు, అప్ కమింగ్ హీరోయిన్లు అసూయ పడుతున్నారు. ఏళ్లుగా నిరీక్షిస్తున్న తమ వల్ల కానిది శ్రీలీల ఈజీగా సాధిస్తోందని కుళ్లుకుంటున్నారు.

ఆషికి 3తో బాలీవుడ్‌లోకి బాలీవుడ్ స్టార్ హీరో కార్తీక్ ఆర్యన్ సరసన ఆషికి 3 అనే సినిమా ద్వారా బాలీవుడ్‌లో అడుగుపెడుతున్నారు శ్రీలీల. అనురాగ్ బసు ఈ చిత్రానికి దర్శకుడు. దీపావళి కానుకగా ఈ సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని మేకర్స్ భావిస్తున్నారు. దీనిలో భాగంగా శరవేగంగా సినిమాను పరుగులు పెట్టిస్తున్నాడు అనురాగ్. అయితే అషికి 3 ఇంకా సెట్స్ మీద ఉండగానే శ్రీలీల హిందీలో మరో ఆఫర్ అందుకున్నట్లుగా వార్తలు వస్తున్నాయి. మరో స్టార్ హీరో సిద్ధార్థ్ మల్హోత్రా సరసన శ్రీలీల ఆడిపడనుందట. ఆనంద్ ఎల్ రాయ్ ఈ సినిమాను నిర్మిస్తుండగా.. రాజ్ సాండియాలా దర్శకత్వం వహిస్తారని బీటౌన్ టాక్. అయితే దీనిపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. ఇక తెలుగులో జూనియర్, మాస్ జాతర, లెనిన్, తమిళంలో పరాశక్తి సినిమాలలో శ్రీలీల నటిస్తున్నారు.

టాప్ బ్రాండ్స్‌కు అంబాసిడర్‌గా సినిమా హిట్, ఫ్లాపులతో సంబంధం లేకుండా శ్రీలీల వరుస అవకాశాలు అందుకుంటున్నారు. ఇక బ్రాండ్ అండార్స్‌మెంట్స్‌తోనూ ఈ ముద్దుగుమ్మ భారీగా సంపాదిస్తోందట. న్యూడ్ స్కిన్ కేర్, అమృత గ్రూప్, ప్రెస్టా వుమెన్స్ వేర్, నీరూస్ తదితర బ్రాండ్స్‌కు శ్రీలీల అంబాసిడర్‌గా వ్యవహరిస్తున్నారు. తాజాగా శ్రీలీల అండార్స్‌మెంట్స్ కెరీర్‌లోనే మైల్ స్టోన్ అనదగ్గ ఆఫర్ వచ్చింది.

శ్రీలీలతో యూకే కంపెనీ డీల్ పర్సనల్ కేర్, కాస్మోటిక్స్, ఫ్రాగ్‌రెన్సెస్ విభాగంలో ప్రపంచంలోని అగ్రగామి సంస్థల్లో ఒకటైన యార్డ్లే లండన్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా ఎంపికయ్యారు. లండన్ కేంద్రంగా పనిచేస్తున్న ఈ కంపెనీకి దాదాపు 255 ఏళ్ల చరిత్ర ఉండగా.. ప్రపంచంలోని అత్యంత పురాతన కంపెనీల్లో ఒకటిగా యార్డ్లేకు పేరుంది. 2009లో యార్డ్లేను భారత కార్పోరేట్ దిగ్గజం విప్రో ఎంటర్‌ప్రైజెస్ కొనుగోలు చేసింది. ఇంతటి చరిత్ర కలిగిన ఈ సంస్థలోని ఫ్రాగ్‌రెన్సెస్ విభాగానికి గాను భారత్‌లో శ్రీలీల ప్రమోట్ చేయనుండటం విశేషం.

పారితోషికం ఎంతంటే? అయితే ఇందుకు గాను శ్రీలీల ఎంత మొత్తంలో పారితోషికం అందుకుంటున్నారన్నది తెలియరాలేదు. ప్రస్తుతం బ్రాండ్ ప్రమోషనింగ్ కోసం రూ.50 లక్షల నుంచి రూ.75 లక్షల మధ్య శ్రీలీల ఛార్జ్ చేస్తుండటంతో ఇది కూడా అదే స్థాయిలో లేదా ఆపైనా ఉండే అవకాశం ఉందని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. యార్డ్లే నుంచి శ్రీలీల పారితోషికంగా ఎంత మొత్తం వసూలు చేస్తున్నారనే దానిపై త్వరలోనే మరిన్ని వివరాలు తెలిసే అవకాశం ఉంది.




# చిరంజీవికి అలా.. బాలయ్యకు ఇలానా? అల్లు అరవింద్‌నే అడగండి..



మెగా ఫ్యామిలీ, అల్లు కుటుంబానికి మధ్య విభేదాలు తారాస్థాయికి చేరుకొన్నాయనే విషయాల గురించి మీడియాలో ఎక్కువగా చర్చ జరుగుతున్నది. ఈ రెండు కుటుంబాలు నర్మగర్భంగా మాట్లాడే తీరు ఆ వివాదాస్పద అంశానికి బలం చేకూరేలా కనిపిస్తుంటుంది. అయితే సాధారణ ప్రజలకు ఆ కుటుంబాల మధ్య గతంలో ఉన్న సఖ్యత, బంధాలు లేవనే అపోహ మాత్రం ఏర్పడింది. అయితే ఈ విషయాలపై రెండు కుటుంబాలకు ఆప్తుడైన తండేల్ నిర్మాత బన్నీ వాసు వెల్లడించిన వివరాల్లోకి వెళితే..

ఇటీవల కాలంలో అల్లు ఫ్యామిలీకి నందమూరి బాలకృష్ణ అత్యంత చేరువైనట్టు బయట వాళ్లకే కాకుండా సినిమా వర్గాలకు అనిపిస్తుంది. అయితే ఈ క్రమంలో బాలయ్యకు పద్మభూషణ్ అవార్డు రావడంపై అన్ని వర్గాల నుంచి స్పందన వ్యక్తమైంది. అయితే సినీ పరిశ్రమ ఈ సందర్భాన్ని పురస్కరించుకొని భారీ సమావేశాన్ని ఏర్పాటు చేసి.. ఆయనకు సన్మానం చేయాలనే ఆలోచనలో సినిమా పరిశ్రమ ఉందనే వార్త ఫిలిం నగర్‌లో చక్కర్లు కొడుతున్నది.

అయితే బన్నీ వాసును ఈ విషయంపై మెగాస్టార్ చిరంజీవికి పద్మభూషణ్ వస్తే ఎలాంటి సన్మానం చేయలేదు. మెగా హీరోలు, మెగా కుటుంబం పెద్దది అనే ఫీలింగ్ ఇండస్ట్రీలో ఉంది. ఆ సన్మాన కార్యక్రమాన్ని ఎందుకు నిర్వహించలేదని మీడియా అడిగిన ఓ ప్రశ్నకు ఆయన సరైన రీతిలో స్పందించారు.

పద్మ భూషణ్ అవార్డు అందుకొన్నందుకు చిరంజీవికి సన్మానం చేయకపోవడం.. బాలకృష్ణకు చేయాలనే ప్లాన్ చేయడం లాంటి విషయాలను అరవింద్ గారి లాంటి పెద్ద వాళ్లను అడిగితే బాగుంటుంది. అది చాలా పెద్ద విషయం. నా వయసుకు, నా స్థాయికి మాట్లాడే విషయం కాదు. అరవింద్ గారినే అడిగితే మంచింది. ఈ పరిస్థితుల్లో నేను ఏం మాట్లాడినా బాగుండదు. ఆ విషయం గురించి నేను మాట్లాడితే కరెక్ట్ కాదు అంటూ బన్నీ వాసు తప్పించుకొన్నారు.

నంద్యాల వివాదం తర్వాత నాకు, పవన్ కల్యాణ్‌కు మధ్య గ్యాప్ వచ్చిందనే విషయం సరికాదు. అందులో వాస్తవం లేదు. పవన్ కల్యాణ్ మెచ్యూరిటీ లెవెల్స్ వేరేగా ఉంటాయి. ఆయన ఇలాంటి విషయాలను మనసులో పెట్టుకోని చూడరు. ఎవరు ఏం చేస్తున్నారు? ఎవరు ఎలాంటి వారు? అనేది ఆయనకు పుల్లుగా క్లారిటీ ఉంది. నా విషయంలో ఆయన బన్నీతో కలిపి చూడరు. పార్టీకి ఏం చేస్తున్నాను? పార్టీ కోసం ఎలా ఉంటున్నారనేది ఆయన చూస్తారు అని బన్నీ వాసు వివరణ ఇచ్చారు.

# మహేష్ బాబు వదిలేసిన 1800 కోట్ల సినిమా.. థియేటర్లు బద్దలయ్యేవి.. ఆ మూవీ ఏంటంటే?





సూపర్ స్టార్ మహేష్ బాబు ప్రస్తుతం ఇండియాస్ బిగ్గెస్ట్ డైరెక్టర్ ఎస్ఎస్ రాజమౌళి దర్శకత్వంలో నటిస్తున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం హైదరాబాద్ లోనే మూడవ షెడ్యూల్ జరుగుతోంది. చిత్రీకరణ విషయంలో మాత్రం జక్కన్న ఎస్. ఎస్. ఎం.బి 29 సినిమాను శరవేగంగా కొనసాగిస్తున్నారు. బాలీవుడ్ స్టార్ బ్యూటీ ప్రియాంక చోప్రా హీరోయిన్ గా నటిస్తున్న విషయం తెలిసిందే. మలయాళం సూపర్ స్టార్ పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక పాత్రలో నటిస్తున్నారని తెలుస్తోంది. ఇదిలా ఉంటే మహేష్ బాబు చివరిగా గుంటూరు కారం చిత్రంతో ప్రేక్షకులను అలరించిన సంగతి తెలిసిందే. అది సూపర్ స్టార్ మహేష్ బాబు ఇప్పటివరకు రెగ్యులర్ క్యారెక్టర్లలోనే నటిస్తూ వచ్చారు. కానీ అభిమానులు మాత్రం ఆయనను పవర్ఫుల్ రోల్స్ లో చూడాలని ఎంతగానో ఆశిస్తున్నారు. ఈ క్రమంలోనే మహేష్ బాబు వదిలేసుకున్న 1870 కోట్ల సినిమా గురించి తాజాగా న్యూస్ బయటకు వచ్చింది. ఆ సినిమా చేసి ఉంటే మాత్రం మహేష్ బాబు ఇండియా ను షేక్ చేసే వారిని సినీ ప్రముఖులు అభిప్రాయపడుతున్నారు.

ఇంతకీ ఆ సినిమా ఏంటో తెలిస్తే అందరూ షాక్ అవ్వాల్సిందే. క్రియేటివ్ డైరెక్టర్ సుకుమార్, ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కాంబినేషన్లో వచ్చిన పుష్ప చిత్రమే కావడం విశేషం. అయితే ఈ సినిమాకు మొదట హీరోగా మహేష్ బాబు అని అనుకున్నట్టుగా ఇప్పుడు తెలుస్తోంది. కానీ మహేష్ బాబు ఆ సినిమాలు వదులుకోవడంతో అల్లు అర్జున్ వద్దకు వెళ్లిందని ఫిల్మ్ సర్కిల్స్ లో గుసగుసలు నడుస్తున్నాయి. ఇక అల్లు అర్జున్ టెర్రిఫిక్ పెర్ఫార్మెన్స్ తో పుష్ప, పుష్ప 2 చిత్రాలు ఎంతటి సెన్సేషన్ క్రియేట్ చేశాయో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు.

రీసెంట్ గా వచ్చిన పుష్ప 2 చిత్రం ఏకంగా బాక్సాఫీస్ రికార్డులను తిరగరాసింది. 1870 కోట్లు గ్రాస్ కలెక్ట్ చేసి ఇండియాలోనే హైయెస్ట్ గ్రాస్ కలెక్ట్ చేసిన రెండవ సినిమాగా రికార్డు సెట్ చేసింది. బాహుబలి 2 సాధించిన బాక్సాఫీస్ కలెక్షన్లు 1810 కోట్లను దాటేసి మరి ఈ రికార్డును సెట్ చేయడం సెన్సేషన్ గా మారింది. మన వైపు అల్లు అర్జున్ కు పుష్ప పాత్రలో నటించినందుకు ఏకంగా బెస్ట్ యాక్టర్ విభాగంలో నేషనల్ అవార్డు వరించిన సంగతి తెలిసిందే. ఇక నెక్స్ట్ పుష్ప 3 కూడా రాబోతుంది. ఆ పార్ట్ లో విజయ్ దేవరకొండ నటిస్తారని తెలుస్తోంది.

అయితే ఇంతటి సెన్సేషన్ క్రియేట్ చేసిన పుష్ప చిత్రాన్ని మహేష్ బాబు ఎందుకు వదులుకున్నారా అన్నది ఇప్పుడు మిలియన్ డాలర్ క్వశ్చన్ గా మారింది. అయితే పుష్ప చిత్రం ప్రారంభానికి ముందు మహేష్ బాబు ఇంట్లో వరుసగా విషాదాలు నెలకొనడం, గుంటూరు కారం చిత్రం తర్వాత ఎస్ఎస్ రాజమౌళి తో సినిమాకు కమిట్ అవ్వడమే కారణం అని తెలుస్తుంది. ఇక పుష్ప చిత్రమే కాదు, శంభాజీ మహారాజ్ జీవిత కథతో వచ్చిన చావా చిత్రాన్ని కూడా మహేష్ బాబు వదిలేసారంట. ఈ హిస్టారికల్ ఫిలిం లో మహేష్ బాబు నటించిన మాత్రం మరింత బీభత్సం సృష్టించే వారిని ఫ్యాన్స్ అభిప్రాయపడ్డారు. ఇలా తన ముందుకు వచ్చిన రెండు బ్లాక్ బస్టర్ మూవీస్ ను మహేష్ బాబు వదులుకోవడం ఆసక్తికరంగా మారింది. ఎస్. ఎస్. ఎం.బి 29 తో మాత్రం ఇండియన్ బాక్సాఫీస్ రికార్డులను చెల్లాచెదురు చేస్తారని ఫ్యాన్స్ నమ్ముతున్నారు. ఆ ప్రాజెక్టుకు మార్కెట్లోనూ భారీ డిమాండ్ ఉండింది.

# భైరవం మూవీ రివ్యూ అండ్ రేటింగ్

వీపురంలో జమీందార్ వంశానికి చెందిన గజపతి (మనోజ్ మంచు)కి గ్రామంలో పేరు ప్రతిష్టలు ఉన్నప్పటికీ.. పేదరికం వెంటాడుతుంటుంది. గజపతికి తన ఊరిలోనే పెద్దరికాన్ని ప్రదర్శించే వరద (నారా రోహిత్), అనాథగా బతికే శ్రీను (బెల్లంకొండ శ్రీను) ప్రాణస్నేహితులుగా ఉంటారు. ఇదిలా ఉండగా, ఆ గ్రామంలోని ఆలయ ధర్మకర్తగా గజపతి నానమ్మ (జయసుధ) ఉంటారు. ఆలయ భూములు కాజేయడానికి మంత్రి (శరత్ లోహితస్య) పన్నాగం పన్నుతాడు.

అనాథ అయినప్పటికీ శ్రీనును కన్నబిడ్డగా ప్రజలు ఎందుకు చూస్తారు? శ్రీనుతో వెన్నెల (అదితి శంకర) లవ్ ట్రాక్ ఎలా సాగింది? గజపతిని భార్య నీలిమ (ఆనంది) ఎలా వేధించింది. భార్య ఒత్తిళ్లకు గజపతి తన మనసును ఎలా మార్చుకొన్నాడు. ప్రాణస్నేహితులుగా ఉండే గజపతి, వరద, శ్రీను మధ్య మంత్రి ఎలా చిచ్చు పెట్టారు. వరద స్నేహం కోసం ప్రాణాలిచ్చేంత ప్రేమ ఉన్న గజపతి తన స్నేహితులకు ఎందుకు ఎదురు తిరిగాడు? వరద, గజపతి, శ్రీను మధ్య విభేదాలు ఎలాంటి పరిస్థితులకు దారి తీశాయి? అనే ప్రశ్నలకు సమాధానమే భైరవం సినిమా కథ.

పోలీస్ ఇన్స్‌పెక్టర్ (సంపత్ రాజ్) తన ఉద్యోగానికి రాజీనామాను పై అధికారికి సమర్పించడంతో సినిమా హై నోట్‌లో మొదలవుతుంది. తన రాజీనామాకు కారణం చెప్పడం మొదలు పెట్టడంతో దేవీపురంలో ముగ్గురు ప్రాణ స్నేహితుల కథను ఎమోషనల్‌గా దర్శకుడు ప్రారంభించాడు. ముగ్గురు హీరోల ఇంట్రడక్షన్, ఎలివేషన్స్‌ను బాగానే డిజైన్ చేశాడు. ఆ తర్వాత శ్రీను ప్రేమ కథ, వరద, గజపతి ఫ్యామిలీ మధ్య ఉండే అన్యోన్యతను, కథను ఎస్టాబ్లిష్ చేయడానికి కాస్త టైమ్ ఎక్కువగా తీసుకొన్నట్టు అనిపిస్తుంది. ఫస్టాఫ్‌ను రెగ్యులర్, రొటీన్ ఫార్మాట్‌తో నడిపించినప్పటికీ.. ఇంటర్వెల్ ముందు పవర్‌ఫుల్ ఎపిసోడ్‌తో తొలిభాగాన్ని ముగించి సెకండాఫ్‌పై ఆసక్తిని పెంచాడు.

అయితే ముగ్గురు హీరోల మధ్య ఎమోషన్స్, బాండింగ్‌ను బలంగా ఎస్టాబ్లిష్ చేయాల్సి ఉన్నప్పటికీ.. ఆ దిశగా ప్రయత్నం సరిగా చేయలేదనే ఫీలింగ్ కలుగుతుంది. భావోద్వేగంతో చెప్పాల్సిన సన్నివేశాల్లో యాక్షన్ నింపడం వల్ల సినిమాలో సోల్ కాస్త మిస్ అయిందనిపిస్తుంది. ఇలాంటి లోపాలు ఉన్నప్పటికీ.. మామిడితోట సీన్ నుంచి మూవీలో సన్నివేశాలు నెక్స్ట్ రేంజ్‌లోకి వెళ్తాయి. క్లైమాక్స్ సన్నివేశాలను చిత్రీకరించిన తీరు విజయ్ కనకమేడల ప్రతిభ ఎంతో తెలుస్తుంది. సెకండాఫ్‌ను ఇంకాస్త బెటర్‌గా డిజైన్ చేయాల్సిందనే ఫీలింగ్ కలుగుతుంది. నటీనటుల ఫెర్ఫార్మెన్స్ విషయానికి వస్తే.. బెల్లంకొండ శ్రీనివాస్ ఈ సినిమాకు బ్యాక్ బోన్‌గా నిలిచాడు. సినిమాలోని ఎమోషనల్ కంటెంట్‌ను తన పాత్ర ద్వారా బాగా ఎలివేట్ చేశాడు. నటుడిగా మరింత మెచ్యూరిటీని చూపించాడు. ప్రీ క్లైమాక్స్ నుంచి క్లైమాక్స్ సన్నివేశాల్లో తనలోని నట విశ్వరూపాన్ని చూపించే ప్రయత్నం చేశాడు. నారా రోహిత్, మనోజ్‌తో పాత్రలతో మమేకమై మంచి బాండింగ్‌ను ఆన్ స్క్రీన్‌పై ఎలివేట్ చేశాడు. ఇక మనోజ్ మంచు నటుడిగా మరో రేంజ్ పెర్ఫార్మెన్స్ చేశాడు. కాస్త విరామం తీసుకొన్నప్పటికీ.. సూపర్ క్యారెక్టర్‌తో రీ ఎంట్రీతో అదరగొట్టాడు. ఇండస్ట్రీలో తన టైమ్ స్టార్ట్ అయిందని గజపతి పాత్ర ద్వారా చాటి చెప్పాడు. నారా రోహిత్ విషయానికి వస్తే.. వరద పాత్రలో హుందాగా కనిపించాడు. తన పాత్రకు ఎంత ఎమోషన్ కావాలి? ఎంత యాక్షన్ కావాలో అంతే సమతుల్యాన్ని పాటించి సటిల్‌గా స్క్రీన్ పై కనిపించాడు. ఇక నాన్నమ్మగా జయసుధ పాత్ర అంతంత మాత్రమేగానే ఉన్నప్పటికీ.. స్క్రీన్ మీద కనిపించినంత సేపు ఆమె ప్రజెన్స్ బాగుంది. ఈ సినిమా కథను నడిపించే పాత్రలో నీలిమగా ఆనంది నటన బాగుంది. కేవలం గ్లామర్ పరంగానే కాకుండా ఆనంది పాత్రల స్వరూపాన్ని, సినిమా కథ దిశను మార్చే పాత్రలో ఒదిగిపోయింది. ఇక నారా రోహిత్ భార్య పాత్రలో పూర్ణిమగా దివ్య పిళ్లై ఎమోషనల్ కంటెంట్‌ను సినిమాకు అందించే విధంగా పెర్ఫార్మ్ చేశారు. వెన్నెల కిషోర్ కామెడీ పెద్దగా వర్క్ కాలేదు. సంపత్ రాజ్, శరత్, అజయ్, ఇతర పాత్రలు సినిమాలో గుర్తుంచుకొనే పాత్రల్లో కనిపించారు.

టెక్నికల్ అంశాల విషయానికి వస్తే.. ఈ సినిమాకు శ్రీ చరణ్ పాకాల మ్యూజిక్ ప్రధానమైన బలంగా మారింది. బ్యాక్ గ్రౌండ్ స్కోర్‌తోనే కాకుండా హీరోల ఇంట్రడక్షన్ సాంగ్ సంక్రాతి పాట, అలాగే వెన్నెల, గిచ్చు గిచ్చు సాంగ్ ఆడియో పరంగా ఫుల్ జోష్‌ను కలిగిస్తే.. తెర మీద అదే జోష్‌ను చూపించారు. ఇక ఈ సినిమాలో మంచి మాస్ యాక్షన్ ఎపిసోడ్స్ ఉన్నాయి. వాటితో గ్రామంలోని వాతవరణాన్ని హరి కె వేదాంతం చక్కగా, చాలా సహజంగా చిత్రీకరించాడు. కేకే రాధామోహన్ ఈ మూవీని రాజీ లేకుండా మంచి క్వాలిటీతో సినిమాను అందించారు. ప్రొడక్షన్ వాల్యూస్ హై స్టాండర్డ్‌లో ఉన్నాయి. కంటెంట్‌పై మరింత దృష్టిపెట్టి ఉంటే బెస్ట్ మాస్ యాక్షన్ మూవీ అయి ఉండేదనిపిస్తుంది. తమిళంలో సూపర్ హిట్ అయిన గరుడన్ సినిమాకు భైరవం రీమేక్. ఈ సినిమాలో అన్ని రకాలు ఎమోషన్స్ ఉంటాయి. కొన్ని చోట్ల భావోద్వేగాలు లోపించాయి. యాక్షన్ పార్ట్ సినిమా ఫ్లేవర్‌ను మార్చేసింది. పాటల బాగున్నప్పటికీ వాటి ప్లేస్‌మెంట్ సరిగా లేకపోవడం వల్ల మంచి ఫ్లోలో వెలుతున్న స్టోరికి బ్రేకులు వేశాయా? అనిపిస్తుంది. ఈ సినిమా పక్కా మాస్ ఎంటర్‌టైనర్. బెల్లంకొండ శ్రీను, నారా రోహిత్, మనోజ్ మంచు ఫెర్ఫార్మెన్స్ ఈ సినిమాకు హైలెట్. కథ పరంగా పాత కథే.. కాకపోతే డిఫరెంట్‌గా చేయాలన్న ప్రయత్నం కొంత ట్రాక్ తప్పింది. టోటల్‌గా ఈ సినిమాను థియేటర్‌లో ఓసారి చూసేయొచ్చు అనేది నా అభిప్రాయం.



PRINTED, PUBLISHED & and OWNED by T VIJAYANAND, And PRINTED at M/S JBN PUBLICATIONS, # 2/381-A - RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. Published at M/S JBN PUBLICATIONS, # 2/381-A, RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. PIN - 515411. Editor T VIJAYANAND, RNI NO: APTEL/2015/72694. Cell : 8886090199. E-mail ID : ananthaprabha@gmail.com